# తంత్రాగమ విశారద

# కాళి కర్పూరాదిస్తోత్రమ్ {ఆదిశంకర భాష్యం}



తంత్రాగమ విశారద

కాళి కర్పూరాదిస్తోత్రమ్ {ఆదిశంకర భాష్యం}

## 1-వాక్సిద్ధి కలుగుటకు

కర్పూరం మధమాన్త్యస్వరపరిరహితం సేందు వామాక్షియుక్తం
బీజం తే మాతరేతస్త్రిపురవధూ త్రిష్కృతం యే జపంతి ।
తేషాం గద్యాని పద్యాని చ ముఖకుహరా దుల్లసంత్యేవ వాచః
స్వచ్ఛందం ధ్వాంత ధారాధరరుచి రుచిరే సర్వసిద్ధిం గతానాం॥ ౧॥

తా:- జనని! "క్రీం - క్రీం - క్రీం" అనే మంత్రమును,
నీ యందు భక్తిగలిగి ఎవరు జపింతురో,
వారు గొప్ప కవీశ్వరులై గద్య - పద్యం కవిత్వం
ధాటిని పొందుతారు.
వారికి సర్వసిద్ధులూ కలుగుతాయి.
ముందుగా 'వాక్సిద్ధి' ఏర్పడుతుంది

మంత్రోద్ధారం 'కర్పూరం' శబ్దములో మధ్యమాక్షరం
'ప' అంతిమ హల్లు 'ర', వాటి స్వరాలు అకారము,
ఉకారము వేరుచేసినపుడు, క్ర అగును
'ఇందు' అనగా అనుస్వారం చేర్చగా 'క్రం' అగును
వామాక్షి అనగా దీర్ఘ ఈకారము చేర్చినపుడు,
"క్రీం" అను కానీ బీజాక్షరము ఏర్పడును.

## 2 - ధనలబ్ధి కలుగుటకు

ఈశాన సేందు వామశ్రవణపరిగతో బీజమన్యత్ మహేశి

ద్వంద్వం తే ముదచేతా యది జపతి జనో వారమేకం కదాచిత్ ।

జిత్వా వాచామధీశం ధనమపి చిరం మోహయంత్యంబుజాక్షీవృందం

చంద్రార్ధచూడే ప్రభవతి స మహాఘోరబాణావతంసే ॥ ౨ ॥

తా. హూం – హూం (ఇవి కూర్చ బీజముల)

ఈ మంత్రమును మూర్ఖుడు జపించిననూ

బృహస్పతిని జయించు విద్య

కుబేరుని ధిక్కరించు ధనలాభము కలుగును

అంతే కాదు మహాకాళీ! దయవల్ల

అందగత్తెలయిన స్త్రీ సమూహమును కూడా

మొహింప చేయును

విశేషము ...... కాళీతంత్రంలో

కామాదీంశ్చరిపూన్ హత్వా శిరః కంఠాది భూషణం

కృత్వాసమ్యక్ స్థతాంకాళీం చింతయే ద్బ్రహ్మరూపిణీం

అని కామక్రోదాది దోష నివర్తకత్వం చెప్పబడింది

"పద్మపురాణం" లో

## 3-జపానికి కాలనియమంలేదు

సర్వదైవ జపఃకార్యో నదోషస్తత్రకశ్చన

ఎల్లప్పుడు జపం చేయాలి ఇందులో దోషమేమీ లేదు

అందుచేత జపకాల నియమము లేదు.

ఇందులో దోషమేమీ లేదు

అందుచేత జపకాల నియమము లేదు.

## 4-వశీకరణసిద్ధి

ఈశోవైశ్వానరస్థః శశిధరవిలసిత్ వామనేత్రేణయుక్తో

బీజం తే ద్వంద్వ మన్యద్విగళితచికురే కాళికే యే జపంతి।

ద్వేష్టారం ఘ్నంతి తే చ త్రిభువనమపితే వశ్యభావం నయంత

మాంసాస్సృగ్ద్వంద్వధారా వినిహితవదనే దక్షిణే కాళికేతి ॥ 3 ॥

తా. హ్రీం - హ్రీం అను మంత్రము చేయువారు

తల్లీ విరబోసిన కురులు గలిగిన కాళీ,

నీ దయవల్ల శత్రుజయం కలిగి

హే దక్షిణ కాళికే నీ ఆధారములు నుండి

రెండు ప్రక్కలా కారుతున్న రక్తముతో విరాజిల్లు

వదనం గలిగిన కాళిమాతా

ఈ మంత్ర జపసాధకులు మూడు లోకాలను

వంశం చేసుకోగల వశీకరణ సమర్ధులగుదురు.

## 5-అష్టసిద్ధులు

**ఊర్ధ్వం వామేకృపాణం కరకమలతలే ఛిన్న ముణ్డం తథాధః**

**సవ్యే చాభీర్వరం చ త్రిజగదఘుహరే దక్షిణే కాలికేతి।**

**జప్త్వైతన్నామ మేతం తవ విమలతనుం భావంతే జపంతే**

**తేషా మష్టౌ కరస్థా: ప్రకటితవదనే  సిద్ధయః త్రయంబకస్య॥ ౪॥**

తా.మూడు లోకాలు పాపాలనూ నశింపచేయు తల్లీ

మహాకాళీ,  నీపై ఎడమచేత్తో ఖడ్గమును

కింద ఎడమచేతితో ఖండిత శిరస్సును

పై కుడిచేతితో అభయ ముద్రను

క్రింది కుడిచేతితో వరదముద్రను ధరించిన

నీ రూపమును ధ్యానిస్తూ " దక్షిణ కాళికే "

అను మంత్రజపం చేయు సాధకులకు

అమ్మా దంష్ట్రా కరాళవదనే,  అష్టసిద్ధులు లభిస్తాయి.

విశేషము – "రుద్రయామళం " లో

కాళీరూపేణ దేవేశి మహామోహాశిరః స్వయం

ధారయంతీ సదావామ కరేచ మేఘు సన్నిభా

అని కాళి కింద ఎడమచేత్తో ధరించిన ఖండిత శిరస్సు

మహా మోహముగా చెప్పబడింది

"కాళీతంత్రం" లో కాళి స్వరూపం ఇలా వర్ణించబడింది

కరాళవదనాం ఘోరాం ముక్తకేశీం దిగంబరాం

దక్షిణాందివ్యాం ముండమాలా విభూషితాం

సద్యఛిన్న శిరఃఖడ్గ వామాధ్యోర్ధ్వ కరాంబుజాం

వరాభయ ద్వయాలంబి దక్షిణాధోర్ధ్వా పాణికాం

మహామేఘ నిభశ్యామాం స్మేరానన సరోరుహం

శవరూప మహాదేవ హృదయంలో పరిసంస్థితాం

వర్గాద్యం వహ్నిసంస్థం విధురతి వలితం తత్రధం కూర్చయుగ్మం

లజ్జాద్వంద్వం చ పశ్చాత్ స్మితముఖీ తదథద్వయం యో జపిత్వా

మాతర్యే వా జపంతి స్మరహరమహిళే భావయంత స్వరూపం

తే లక్ష్మిలాస్యలీలా కమల దళదృశః కామరూపా భవంతి ॥ ౨॥

తా.శివప్రియే! తల్లీ కాళీ -

"క్రీం క్రీం హూం హూం హ్రీం హ్రీం ఠం ఠం స్వాహా"

అను నీ మంత్రజపము చేయువారు

తమ దృష్టిమాత్రము చేతనే లక్ష్మిలాస్యము పొందగలరు.

ఇచ్ఛారూపధారులై సకలసంపదలు పొందుతారు.

## 6-వాక్సిద్ధి సంపద

ప్రత్యేకం వా త్రయంవా ద్వయమపి చ పరంబీజ

మత్యంతగుహ్యం త్వన్నామ్నా యో జపిత్వా

సకలమపి సదా భావయంతో జపంతి ।

తేషాం నేత్రారవిందే విహరతి కమలా వక్త్రశుభ్రాంశుబింబే

వాగ్దేవీ దేవముండస్రగతిశయ లసత్తుంగనస్తనాఢ్యా ॥ ౬ ॥

తా.భగవతీ మహాకాళి! నీ మూలమంత్రములో

మొదటి భాగం కాని

అనగా ఓం క్రీంక్రీంక్రీం లేదా

రెండు భాగములు కాని

అనగా ఓం క్రీంక్రీంక్రీం హూంహూం లేదా

మూడు భాగములూ కాని

అనగా "ఓం క్రీంక్రీంక్రీం  హూంహూం హ్రీం హ్రీం కాని

తరువాత అత్యంత రహస్యమైన "దక్షిణే కాళికే స్వాహా"

అను పల్లవంచేర్చిగాని

అనగా ఓం క్రీంక్రీంక్రీం హూంహూం హ్రీం హ్రీం దక్షిణే కాళీకే స్వాహా

అని జనించు సాధకులకు నేత్రార వికదములందు

లక్ష్మి దేవి విహరించును.

వారి ముఖబింబమునందు వాగ్దేవి నివాసముండును.

గతాసూనాం బహుప్రకరకృతకాంచీ పరిలసన్నితంబాం

దిగ్వస్త్రాం త్రిభువనవిధాత్రీం త్రినయనాం ప్రదీప్తాం

శ్మశానస్థతల్పే శవహృది మహాకాల సురతప్రయుక్తాం

త్వాం ధ్యాయస్ జనని జడచేతాపి కవిః ॥ ౭ ॥

తా.హే జగన్మాతా కామక్రోధాది శత్రువుల శవకరములు
మొలతాడు వలె నితంబుముపై ధరించి
నగ్న రూపిణివై సోమ సూర్యాగ్ని త్రినేత్రం పై
శ్మశానం శయ్యపై శవ (మహాదేవ)హృదయముపై
మహాకాలునితో సృష్ట్యర్థం విపరీత రతిచేయుచున్న
నీ రూపము ధ్యానించువారు
ఎంతటి మహామూర్ఖులైనా మహాకవులవుతారు.

విశేషము : ఇందు ఖాళీని ధ్యానించు విధానము చెప్పబడినది.
ఇది ధ్యానం శ్లోకముగా పఠించి
కాళీ బీజాక్షరములను జపించిన శీఘ్ర సిద్ధి కలుగును

## 7-శత్రుజయం

శివాభిర్ఘోరాభిః శవనివహ ముండాస్థి నికరైః
పరం సంకీర్ణాయాం ప్రకటిత చితాయాం హరవధూం
ప్రవిష్టాం సంతుష్టాముపరిసురతేనాతియువతీం
సదా త్వాం ధ్యాయన్తి క్వచిదపిచ న తేషాం పరిభవః ॥ ౭ ॥

తా. తల్లీ! భయంకరములైన నక్కలతో నిండి,
శవఖండిత శిరస్సులు ఎముకలతో సంకీర్ణమైన
శ్మశానమందు జ్వలించుచున్న చితిమధ్యలో
శాంత చిత్తముతో విపరీత రాత్రియందు సంతుష్టురాలైన

నీ యువతీ రూపమును ధ్యానించు సాధకునికి

ఎన్నటికీ అవమానము ఓటమి అనునవి లేవు.

శ్యామాకల్ప మందు

శివాముక్తిః సమాఖ్యాతా తద్యుక్తా మోక్షతత్పరా శివాః

యోగినులని కూడా అర్థము చెప్పవచ్చు

శ్మశానాగ్ని మధ్యమందు కాళికాదేవి

మరొక స్వరూపముగా సాధకులు ధ్యానింతురు

'శ్మశాననహ్ని మధ్యస్థాం' అని స్వతంత్ర తంత్రం లో చెప్పబడినది

## 8-క్రోధశాంతి పాపహరం

వదామస్తే కిం వా జనని వయముచ్చైర్జడధియో

న ధాతా నాపీశో హరిరపి న తే వేత్తి పరమం ।

తథాపి త్వద్భక్తిర్ముఖరయతి చాస్మాక మమి తే

తదేతత్ క్షంతవ్యం న ఖలు పశురోషః సముచితః ॥ ౯ ॥

హే దక్షిణ కాళికే బ్రహ్మ విష్ణు మహేశ్వరులు

నీ పరమ తత్త్వమును తెలుసుకొనలేరు

అటువంటిది నావంటి మూఢబుద్ధి

నిన్ను ఎట్లు తెలుసుకొన గల్గుదును?

అయినా జనని సకలలోక వందితే!

నీయందున్న భక్తి నా చేత ఇట్లు పలికించుచున్నది

అందుచేత నా చాపల్య దోషాపరాధాన్ని క్షమించు మాతా

నావంటి పశువుయందు

ఘృణ-శంకా మొ 8-పాశములచే బంధితుడైన జీవిని

నాయందు నీవు కోపము వహించతగదు కాదా

"రుద్రయామళం" 8 పాపములు చెప్పబడినవి.

ఘృణా శంకా భయం లజ్జా జుగుప్సాచేతి పంచమీ

కులంశీలం తథాజాతి రష్టౌపాశా ఇమేస్మృతాః

పాశబద్ధః సదాజీవః పాశముక్తో సదాశివం

మరోక యంత్రంలో

మహావిద్యాది భేదైశ్చ కాళికైవసదాభువి

సర్వవిద్యాః కాళికాయాం సంస్థితా ఏవపార్వతి

తా. మహావిద్యలు సిద్ధవిద్యలు అన్నీ కాళియందే ఉన్నవి.

## 9-ఆయుర్దాయం సిద్ధులు

సమంతా దాపీనస్తన జఘున ధృగ్ యౌవనవతీః

రతాసక్తో నక్తం యది జపతి భక్తః తవ మనుం

నివాసా త్వాం ధ్యాయస్ గలిత చికురస్తస్య వశగాః

సమస్తాః సిద్ధౌఘా భువి చిరతరం జీవతి కవిః ॥ ౧౦ ॥

తల్లీ భగవతీ! రాత్రి సమయమందు నీ భక్తుడు

జుట్టు విరబోసుకుని నగ్నంగా బలిసిన

స్తనజఘనములు కలిగిన యౌవన వతితో

సంభోగం చేయుచూ నీమూల మంత్రమును జపించినచో,

అతడికి సర్వసిద్ధులూ కలుగుతాయి.

దీర్ఘాయుర్దాయము పొందుతాడు.

విద్య – కవిత్వమూ అలవడతాయి.

దక్షిణాచారములో సాధకుడు

తన భార్యతో సంభోగం చేయుచూ మంత్రం జపించాలి.

వామాచారములో కులనాయికలతో

సంభోగం చేయుచూ మంత్రజపం చేయాలి.

అర్ధనారీశ్వరతత్త్వం అవగతం చేసుకొని దంపతులు

పరస్పరం మహాదేవి – మహదేవులుగా భావించి సాధన చేయాలి

ఈ విధంగా నిత్యమూ రాత్రి జపం వల్ల

దివ్యసిద్ధులూ ఐశ్వర్యం కలుగుతాయి.

తంత్రరాజం లో

భోగః స్వకీయకాంతాభిర్దక్షిణాచార ఇత్యయం

అని స్వభార్యా సంభోగ జపం చెప్పబడింది

కుమారీ తంత్రంలో

పత్నీం జ్ఞేయాస్ మహాదేవీ ఆత్మానంచ మహేశ్వరం
ఐక్యభావేన సంపశ్యేత్ సశివఃసస్ గృహాశ్రమీ

## 10-వశీకరణ సిద్ధి

సమాస్వస్తో సుస్థీభూతో జపతి విపరీతో యది సదా
విచింత్య త్వాం ధ్యాయ న్నతిశయ మహాకాలసురతాం ।
తదా తస్య క్షోణీతల విహరమాణస్య విదుషః
కరామ్భోజే వశ్యా పురహస్వధూ సిద్ధినివహాః ॥ ౧౧॥

తాత్పర్యం:-శివదయితే కాళీకే! మహాకాలునితో
విపరీత రాత్రియందు నిమగ్నమైన నీ రూపము ధ్యానించుచూ
సాధకుడు నీ మంత్రమును ఒక సంవత్సరము జపించినచో
అతడు సకలమును వశము చేసుకొను శక్తిగలిగి
మహాసిద్ధులను పొందును

విశ్వసార తంత్రమందు

అథాన్యాం సంప్రవక్ష్యామి విద్యాం వింశతి వర్ణికామ్
హ్రీం హ్రీం హుం దక్షిణెకాళికే క్రీంవదేత్ యుగళం తతః
త్రిః క్రీం హూం హూం శక్తియుగ్మమస్య న్యాసాదిపూర్వవత్
ఏకవింశత్య క్షరోయం తారాద్యః కాళికామనుః
స్వాహాంతశ్చ త్రయోవింశత్యక్షరో మంత్ర రాజకః

ధ్యానంపూజదికం సర్వం దక్షిణావదుపాచరేత్

తా.విశ్వసార తంత్రములో కాళిమంత్రము 20 అక్షరములు కలది

ఇట్లు చెప్పబడినది. క్రీం క్రీం హ్రీం హ్రీం హుం దక్షిణ కాళికే

క్రీం క్రీం క్రీం క్రీం క్రీం హుం హుం హ్రీం హ్రీం ప్రణవం చేరిస్తే

23 అక్షరములు అగును.

న్యాసాదికములు దక్షిణ కాళికవలెనే చేయవలయును.

ప్రసూతే సంసారం జనని భవతీ పాలయతి చ

యత్సమస్తం క్షిత్యాది: ప్రలయసమయే సంహరతి చ ।

అతస్త్వం ధాతాఽపి త్రిభువనపతిః శ్రీపతి రహో

మహేశోఽపి ప్రాయః సకలమపి కిం స్తౌమి భవతీం ॥ ౧౨॥

తా.హే జగజ్జనని సమస్త సంసారమును పుట్టించి

పోషించి లయించుచున్నావు.

అందుచేతనే హరిహర బ్రహ్మదులు నిన్ను స్తుతించు చున్నారు

వీరే నిన్ను సంపూర్ణరూపముగా స్తుతిచేయలేనపుడు

సర్వశక్తి సంపన్న మయిన నిను స్తోత్రము చేయుటలో

నేను ఎట్లు సమర్థుడనగుదును

అనేకే సేవంతే భవ దధిక గీర్వాణ నివహాన్

విమూఢాస్తే మాతః  న హి కిమపి జానంతి పరమం

సమారాధ్యా మాద్యాం హరిహర విరించ్యాది విభుధైః

ప్రపన్నో౽స్మి స్వైరం రతిరసస మహానంద నిరతామ్ ॥ ౧౩॥

తా.తల్లీ! అనేకమంది సాధకులు ఇతర దేవతలను

నీకంటే అధికంగా భావించి సేవిస్తుంటారు.

వారు పరమ తత్త్వం తెలియని మహామూర్ఖులు

బ్రహ్మాది దేవతలు స్తుతించు నీ యొక్క రూపమును

రతిసమహానంద (బ్రహ్మానందం) నిరతవయిన

నీ శరణాగతిని నేను స్వచ్ఛందముగా పొందితిని

విశేషం – నీ ఉపాసనలవల్ల సకల దేవతారాధన జరిగి

సర్వకామ్యములు సిద్ధించును

ధరత్రీ కీలాలం శుచిరపి సమీరో౽పి గగనం

త్వమేకా కల్యాణీ గిరిశరమణీ కాళి సకలం।

స్తుతి కాలే మాతః తవ కరుణయా మా మగతికం

ప్రసన్నా త్వం భూయాత్ ప్రభవ మనుభూయా న్మమజనుః ॥ ౧౪॥

తా. జననీ! నీవు పృథివ్యప్తేజో వాయురాకాశ

పంచభూత స్వరూపిణివి నీవు ఒక్కదానివే

కళ్యాణ గుణశాలినివి,  అద్వితీయవు.

హే! కాళికే! కరుణించి గతిలేని నన్ను అనుగ్రహించు

ప్రసన్నురాలివి అగుము

తిరిగి జన్మ లేకుండా మోక్షాన్ని మ ప్రసాదించుము

శ్మశానస్థః స్వస్థో గలితచికురో దిక్పటధరః
సహస్రం తర్కాణాం నిజగళిత వీర్యేణ కుసుమం ।
జపం తత్ ప్రత్యేకం తవ మనుమపి ధ్యాననిరతో
మహాకాళి స్వైరం స భవతి ధాత్రీపరివృఢః ॥ ౧౩॥

తా.శ్మశానమునందు – ప్రశాంత మనస్సుతో జుట్టువిరబోసుకొని
నగ్నముగా సాధకుడు తన వీర్యముతో
వెయ్యి జిల్లేడు పూలను ఒక్కొక్కటి తడిపి,
నీ మంత్రమును జపించుచూ నిన్ను ధ్యానిస్తూ
నీకు అర్పించిననూ, హోమం చేసిననూ
నీ అనుగ్రహమువల్ల భూపాలకుడగును.
ఉన్నత పదవులను పొందును.

"కాళీ తంత్రం" లో

స్వరేతోభ్యక్త పత్రేణా ప్యర్కస్యైవ సహస్రశః
స్మశానేభ్యర్చయేద్దేవీం సర్వసిద్ధిం సవిందతి

"విశ్వసార తంత్రం" లో

శ్మశానస్థో భవేత్ స్వస్థో గలితం చికురంచిరేత్
దిగంబరః సహస్రంచ సూర్యపుష్పం సమానయేత్
స్వవీర్యేణయుతం కృత్వాప్రత్యేకం ప్రజపస్ సచ

తా. పై రెండు తంత్రగ్రంధములందు
స్వవీర్యంతో తడిపిన జిల్లేడు పుష్పార్చనవల్ల
సర్వసిద్ధులూ కలుగుతాయని చెప్పబడింది

## 11-వాహనములు అధికారం

గృహేసమ్మార్జన్యాం పరిగలిత వీర్యేణ చికురం
సమూలం మధ్యాహ్నే వితరతి చితాయాం కుజదినే ।
సముచ్చార్య ప్రేమ్ణా తవమనుః సకృత్ కాళి సతతం
గజారూఢో యాతి క్షితి పరిధృఢః సత్కవివరః ॥ ౧౬ ॥

తా. హే కాళీ! సాధకుడు మంగళవారం మధ్యాహ్నం
(లేదా మధ్య రాత్రియందు) తన శిరోజాలము నుండి
పొడవైన ఒక వెంట్రుక సమూలంగా పెరికి,
వీర్యంతో తడిచేసి చీపురుతో సహా చితియందు
హోమం చేసినట్లయితే, నీ అనుగ్రహం వల్ల
ఉన్నత వాహనయోగములు పదవులు పొందును.
విద్వాంసుడైనచో పండితలోకములో కవిగా రాణించును
సంపదలు కలుగును.

"కుల చూడామణి" యందు

నఖం కేశం స్వవీర్యంచ యద్యత్ సమ్మార్జనీ గతం

ముక్తకేశో దిగావానో మూలమంత్రపురః సరం

కుజవారే మధ్య రాత్రౌ జుహుయాద్వై శ్మశానకే

'ఉత్తర తంత్రం' లో

మాంసం రక్తం తిలం కేశం నఖంభక్తంచ పాయసం

ఆజ్యంచైవ విశేషణ జుహుయాత్ సర్వసిద్ధయే

ఇందు – మాంసము – రక్తము – తిలలు – నేయి

పాయస హోమం చెప్పబడ్డాయి.

జపహోమములందు సంఖ్య చెప్పని చోట

1008 చెయ్యవలెనని "కుల చూడామణి" లో చెప్పబడింది

యస్మిన్ జపేచ హోమేచ సంఖ్యానోక్తా మనీషిభిః

తత్రేయంగణనా ప్రోక్తగజాధికః సహస్రకమ్

"ఉత్తర తంత్రం" లో మనస్సనే స్రువముతో –

మూలధారాగ్నియందు 'అహంజుహోమి స్వాహా' అనుచు

కామ క్రోధాధిహవిస్సులను హోమం చేయాలని ఉల్లేఖించబడింది

## 12-సంగీతం కవిత్వం

సుపుష్పైరాకీర్ణం కుసుమధనుషో మన్దిరమహో

పురో ధ్యాయన్ యది జపతి భక్తః తవ మనుం।

స గంధర్వశ్రేణీపతిరివ కవిత్వామృతనదీ

నదీనాం పర్యంతే పరమపదవీ నః ప్రభవతి ‖ ౧౨‖

తా.నీ ఉపాసకులు – ఋతుమతి అయిన స్త్రీయోనిని

ధ్యానించుచూ, భక్తితో నీ మంత్రము జపించినచో,

గంధర్వ విద్యను ( సంగీత విద్యను) కవిత్వ విద్యను

అమృత సముద్ర సమానముగా పొందగలరు.

దేహత్యాగా నంతరం పరమపద లీనులగుదురు

ఇదే విషయం ‘కులార్ణవం’ – లో చెప్పబడింది

ఋతుమత్యా భగం పశ్యన్నయుతం ప్రజపేన్నర

అనర్ఘ్యకవితా తస్య గద్యపద్యమయీ భవేత్

తా. ఋతుమతి అయిన స్త్రీ భగమును చూచి

10 వేలు జపించినచో గద్యపద్య కవితా శక్తిని పొందును.

## 13-ఇంద్రియ నిగ్రహం

త్రిపంచాపీఠే శవహృది మహాకాలనిలయే

మహాకాలే నోచ్చైర్మదన రస లావణ్యనిరతాం।

సమాసక్తో నక్తం స్వయమపి పరానంద నిరతో

నరో యో ధ్యాయేత్ త్వమపి జనని స స్యాత్ స్మరహరః ‖ ౧౩‖

తా. హే జగన్మాత! పంచాదశ కోణపీఠమందు

శవరూపుడైన శివుని హృదయమందు మహాకాలునితో

ప్రౌఢసురతానందమునందు మందహాసము చేయుచున్న

నీ ముఖబింబమును ధ్యానించుచూ

సాధకుడు స్వయముగా ఏకాగ్రచిత్తముతో

రాత్రియందు రత్యాసక్తుడై జపించినచో

మన్మధుని జయించువాడగును.

అనగా "జితేంద్రియ శక్తి" గలవాడగును.

కాళీతంత్రమందు 'త్రిపంచార – పీఠ' యంత్రము యొక్క

వివరణ కలదు ఇందు పంచదశ అనగా 15 కోణములుండును

స లోమాస్థిస్వైరం పలలమపి మార్జార మసితే

పరం చోష్ట్రం మైశం నరమహిషయో ర్ఛాగమపివా ।

బలిం తే పూజాయామపి వితరతాం మర్త్యవసతాం

సతాం సిద్ధిః సర్వాం ప్రతిపద మపూర్వాం ప్రభవతి ॥ ౧౯ ॥

తా.హే కాళీ! నీ కామ్యార్చనయందు

పిల్లి – ఒంటె, - మేక – నీరు – మహిష – గొర్రె మాంసములు

అస్థి – రోమ – సహితముగా బలినివేదన చేసి

ఇష్టకామ్యములను పొందుచున్నారు

ఈ విషయము విపులముగా – మహాకాళ సంహితయందున్నది.

సాత్విక బలివిషయములలో – గుమ్మడికాయ – పనస

ఆనప – నేరేడు – దానిమ్మ – ద్రాక్ష – ఖర్జూరం – మామిడి

ఉసిరి – మారేడు – మొ|| ఫలములు

బలినివేదన చేయవచ్చు.

హింసాత్మకమగు తామసబలి కాకుండా

సాత్విక బలిని బ్రహ్మచారి – గృహస్థు – సన్యాసి ఇవ్వవచ్చు

ఫలితము సమానముగానే యుండును

వశీ లక్షం మంత్రం ప్రజపతి హవిష్యాశన రతో

దివా మాత యుష్మచ్చరణయుగళే ధ్యాననిపుణః ।

పరం నక్తం నగ్నో నిజవన వినోదేన చ మనుం

జపే ల్లక్షం స స్యాత్ స్మరహర సమానః క్షితితలే ॥ ౨౦॥

తా. హే జనని! సాధకుడు కేవలం హవిష్యభోజియై

నీ చరణకమలములను ధ్యానించుచూ

నీ మంత్రమును 1 లక్ష జపించి,

రాత్రియందు నగ్నముగా స్వస్త్రీ సంభోగమందు

1 లక్ష జపించినచో నిశ్చయముగా యోగీశ్వరుడగును

ఇందు ముందుగా పునరశ్చరణ

పగలు 1 లక్ష జపం చెప్పబడింది కాళి తంత్రంలో

## 14-మంత్రసిద్ధి

ఆదౌ పురస్క్రియాం కుర్యాత్ నియమేన యధావిధి
లక్షమేకం జపేద్విద్యాం హవిష్యాశీ దివాశుచి
రాత్రౌ తాంబూల పూర్ణస్యః శయ్యాయాం లక్షమానతః
తతఃసిద్ధ మనుర్మంత్రీ ప్రయోగార్వేన చాన్యధా

రాత్రియందు తాంబూలం వేసుకొని శయ్యపై
1 లక్ష జపించినచో మంత్రం సిద్ధించును.

ప్రయోగములలోమాలానియమం

నిత్యం జపం కరేకుర్యాన్న ప్యయోగే కదాచన
ప్యయోగే విహితామాలా తత్తత్కర్మాను రూపతః

నిత్యజపము కరముపై చేయవచ్చు
ప్రయోగములలో వాటికి సంబంధించిన మాలలు
ఉపయోగించవలెను.
ప్రయోగములలో చేతిపై జపము చేయరాదు

ఇదం స్తోత్రం మాతః తవ మను సముద్ధారణ తనుః
స్వరూపాఖ్యం పాదాంబుజయుగళ సేవా విధియుతం।
నిశార్ధే వా పూజాసమయ పివా యస్తు పఠితః
ప్రలాపంతి స్యాపి ప్రసరతి కవిత్వామృతరసః ॥ ౨౧ ॥

తా. హే జగజ్జననీ! సాధకుడు మంత్రోద్ధార పూర్వకమైన

ఈ స్తోత్రమును నియమానుసారముగా నిన్ను పూజించి
అర్ధరాత్రి పఠించిననచో అతడు వాక్సిద్ధిని పొందును

పూజవిధి – మంత్ర పురశ్చరణాలయందు అసమర్థులైనవారు
అర్ధరాత్రియందు ఈ స్తోత్రపఠనము వలన కూడా
శుభఫలితములు పొందుతారు.

కురంగాజక్షీ బృందం తమనుసరతి ప్రేమతరళం
వశోతత్ స్యాత్ క్షోణీపతిరపి కుబేరప్రతినిధిః ।
రిపుః కారాగారం కలయతి చ తం కేళి కలయా
చిరం జీవన్ముక్తః స భవతి స భక్తః ప్రతి జనుః ॥ ౨౨ ॥

తా. ఈ కర్పూర స్తోత్ర పారాయణవల్ల
సాధకుని వెంట సౌందర్య వంతులయిన
స్త్రీలు వశీభూతులై యుందురు
కుబేరసమానుడైన ధనవంతుడై అధికారులు వశీవర్తులగుదురు
శత్రువులు బాధలు పొందెదరు
సాధకులు దీర్ఘాయుర్యావంతులై జీవన్ముక్తులగుదురు

ఇతి శ్రీమన్మహాకాలివిరచితం శ్రీమద్దక్షిణకాలికాయాః
స్వరూపాఖ్యం స్తోత్రం సమాప్తమ్

ఈస్తోత్రమునకున్యాసములు

అస్యశ్రీ కర్పూరాఖ్య స్తోత్రస్య మహాకాల ఋషిః

గాయత్రీ ఛందః శ్రీ దక్షిణకాళికా దేవతా,

హలోబీజాని స్వరాః శక్తయః అవ్యక్తం కీలకం

శ్రీ దక్షిణ కాళికాదేవతా ప్రసాద సిద్ధ్యర్ధే

కామ్యసిద్ధయేవా వినియోగః

మహాకాళ సంహిత – లో

కర్పూరాఖ్యమిదం స్తోత్రం యదుక్తం భవతాపురా

షట్కర్మ సాధనంతస్య ప్రయోగం వదశంకర

తా. కర్పూర స్తోత్రంవల్ల షట్కర్మలూ సిద్ధించును

మంగళ – శని వారములు పారాయణ చేసిన

విశేష ఫలితము శివార్పణమస్తు!

